మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న **నమస్తే హైదరాబాద్** తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :237 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 26-01-2025 పేజీలు :4 వెల : 2రూ

## పద్మ అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం..



గణతంత్ర దినోత్సవం సందర్భంగా 2025 పద్మ అవార్డుల గ్రహీతల జాబితాను కేంద్రం శనివారం ప్రకటించింది. ఈ జాబితాలో యాపిల్ చక్రవర్తి హరిమాన్, కువైట్ యోగా ట్రైనర్, బ్రెజిల్‌కు చెందిన వేదాంత గురువు జోనాస్ మాసెట్ పేర్లు కూడా ప్రత్యేకమైన పద్మ అవార్డు గ్రహీతలు చాలా మంది ఉన్నారు. గోవాకు చెందిన 100 ఏళ్ల స్వాతంత్ర్య సమరయోధుడు, పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఢాక్ క్రీడాకారిణి, 150 మంది మహిళలకు పురుషాధిక్య రంగంలో శిక్షణనిచ్చి, భారతదేశపు తొలి మహిళా తోలుబొమ్మలాటలో అవార్డు అందుకోనున్నారు.

## జనవరి 26న గణతంత్ర దినోత్సవం



భారతీయ పౌరుడి గుండెను గర్వంగా ఉప్పొంగే రెండు ముఖ్యమైన రోజులు ఇవి. ఒకటి ఆగస్టు 15, రెండవది జనవరి 26. ఆగస్టు 15న మనం స్వాతంత్ర్య దినోత్సవాన్ని, జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటాం. ఈ రెండు రోజులు త్రివర్ణ పతాకానికి సంబంధించి ప్రత్యేకమైన పద్ధతులు, ఆచారాలను కలిగి ఉంటాయి. అయితే ఈ రెండు పండుగలలో జెండా ఎగరవేసే విధానం, జెండా ఆవిష్కరణ మధ్య ఉండే తేడా చాలా మందికి తెలియదు. ఆ తేడాలను ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

2లో

# మహిళలకు శుభవార్త..

## ఉచితంగా కుట్టు మిషన్లు..! ఇలా అప్లై చేసుకోండి!



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాలనలో తన మార్క్ చూపిస్తున్నారు. ఇటీవల ట్రాన్స్‌జెండర్స్‌కు పోలీసు శాఖలో ట్రాఫిక్ అసిస్టెంట్స్ గా వారు గౌరవప్రదంగా జీవించేలా నిర్ణయం తీసుకున్నారు. తాజాగా మహిళా సాధికారిత దిశగా అడుగులు వేస్తున్నారు. వారికి ఆర్థిక చేయూత అందించేందుకు రకరకాల స్కీమ్స్ అమలు చేస్తోన్న రేవంత్ రెడ్డి సర్కార్.. మరో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టబోతుంది. మహిళలంతా వారి కాళ్ల మీద వారు నిలబడాలన్న ఉద్దేశంతో అందరికీ ఉపాధి కల్పించే బాధ్యత తీసుకుంది. ఇందులో భాగంగానే.. తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇందిరమ్మ మహిళా శక్తి స్కీమ్ కింద.. మైనారిటీ వర్గాలకు చెంది అర్హత ఉన్న మహిళలకు.. ఫ్రీగా కుట్టు మిషన్లను ఇవ్వనున్నారు. అర్హులైన వారు నేరుగా.. https://tgobmms.cgg.gov.in కి వెళ్లి అప్లై చేసుకోవచ్చు.అక్కడ ఓపెన్ అయిన ఫారంలో పేరు, రేషన్ కార్డు డిటైల్స్, సంవత్సర ఆదాయం, ఆధార్ నంబర్, పెళ్లి వివరాలు, మొబైల్ నెంబర్, మతం, టైలరింగ్ ట్రైనింగ్ వివరాలు, చదువు వంటి వివరాలు ఫిల్ చేయాలి. ఆ తర్వాత అడ్రెస్ కూడా పూర్తిగా నింపాలి. సంబంధిత సర్టిఫికెట్లు కూడా జత చేయాలి. ముస్లిం, సిక్కు, పార్సీ, బౌద్ధ, జైనులు లాంటి మతాలకు చెందిన మైనార్టీ మహిళలకు ఈ పథకం వర్తిస్తుంది.

### ఫార్ములా ఈ రేస్ కేసులో కీలక పరిణామం..

## మరొకరికి ఏసీబీ నోటీస్ జారీ!



ఏసీబీ దర్యాప్తు చేస్తున్న ఫార్ములా ఈ-రేస్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఏసీబీ డిసెంబర్ 19న ఫార్ములా ఈ రేస్ కు సంబంధించిన కేసు నమోదు చేసింది. ఈ కేసులో ముగ్గురిని నిందితులుగా చేర్చింది. ఏ1 గా మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, ఏ2 గా ఐఏఎస్ అరవింద్ కుమార్, ఏ3 గా హెచ్‌ఎండీఏ అధికారి బిఎల్ ఎన్ రెడ్డి లను నిందితులుగా చేర్చింది. కానీ ఈ కేసులో నిధులు వెళ్లిన ఎఫ్‌ఈవో సంస్థను నిందితుల జాబితాలో చేర్చలేదని గతంలో అనేకసార్లు బీఆర్‌ఎస్ న్యాయవాదులు కోర్టులో వాదించారు. వారితో పాటు మాజీ మంత్రి కేటీఆర్ సైతం అనేక సందర్భాల్లో ప్రెస్ మీట్ నిర్వహించిన తరుణంలో ఇదే అంశాన్ని

2లో

## విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలి



హైదరాబాద్: కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని ఉద్యమ సమయంలో హామీలు ఇచ్చిన నాయకులు గత ప్రభుత్వంలో 6.6 శాతం నిధులు మాత్రమే విద్యకు కేటాయించారని పలువురు వక్తలు ఆరోపించారు. తాము అధికారంలోకి వేస్త 15 శాతం నిధులు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ నేతలు ప్రస్తుతం ప్రభుత్వంలో కేవలం 7.6 శాతం నిధులు కేటాయించారన్నారు. సేవ్ ఎడ్యుకేషన్ కమిటీ, సోషల్ డెమొక్రటిక్ ఫోరం, ఎంవీ ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి, రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 15 శాతం నిధులు, అందరికీ నాణ్యమైన విద్య అనే అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.

## తెలంగాణలో నేడు నాలుగు పథకాలు ప్రారంభం

హైదరాబాద్, జనవరి 25: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే పేదలకు సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు సన్నాహకాలు చేస్తోంది. ఇప్పటికే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు, గృహ లక్ష్మీ (ఉచిత విద్యుత్), రూ.500 గ్యాస్ సిలిండర్‌తో పాటు ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.10 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. త్వరలోనే మరో నాలుగు పథకాలను తీసుకువచ్చేందుకు రంగం సిద్ధం చేసింది తెలంగాణ సర్కార్. అందులో ప్రధానమైనవి కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకం. ఈ పథకాల అమలుకు ముహూర్తం కూడా ఫిక్స్



అయ్యింది. ఇక ముఖ్యమైన నాలుగు పథకాల అమలు జరిగే తేదీ రానే వచ్చేసింది. రేపే (జనవరి 26) తెలంగాణ సర్కార్ ఆ పథకాలను ప్రారంభించేందుకు సర్వం సిద్ధం చేసింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాలను ప్రారంభించనున్నారు. ఇందుకోసం ఇప్పటికే గ్రామసభలు, సర్వేలు నిర్వహించిన సర్కార్.. అర్హులైన ప్రతీఒక్కరికీ పథకాలు అమలు జరిగేలా చర్యలు తీసుకుంది. అలాగే ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని ఇప్పటికే మంత్రులు స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ విస్తరణ.. 1800 ఉద్యోగాలు




స్విట్జర్లాండ్‌లోని అతిపెద్ద బ్యాంకింగ్ దిగ్గజం %ఖదీూ%, హైదరాబాద్‌లోని తన గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (%+జజ%)ని విస్తరించేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు ప్రకటించింది. వచ్చే రెండేళ్లలో అదనంగా 1,800 మంది ఉద్యోగులను నియమించుకోనున్నారు. శుక్రవారం జ్యూరిచ్‌లో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్

2లో

## ముంబై దాడుల ప్రధాన సూత్రధారిని భారత్‌కు అప్పగించేందుకు

## అమెరికా గ్రీన్ సిగ్నల్



ముంబై మహానగరంలో పాకిస్థాన్ ఉగ్రవాదుల మారణహోమం తలుచుకుంటే ఇప్పటికీ భయంతో వణుకు పుడుతుంది. 2008 నవంబర్ 26న జరిగిన ముంబై దాడి యావత్ భారతదేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. దాడి భయంతో ఎక్కడికక్కడ ప్రజలు భయాందోళనకు గురయ్యారు. 166 మందిని బలిగొన్న భయానక దృశ్యాన్ని నేటికీ ఆ దాడిలో బాధిత కుటుంబాలు మరిచిపోలేకపోతున్నాయి. నాటి ఈ ఘటనలో దోషిగా తేలిన పాకిస్థాన్ సంతతికి చెందిన ఉగ్రవాది తహవూర్ రాణాను భారత్‌కు తీసుకొచ్చేందుకు చేస్తోన్న ప్రయత్నం ఎట్టకేలకు ఫలించింది. రాణాను భారత్‌కు అప్పగించేందుకు అమెరికా సుప్రీంకోర్టు సమ్మతించింది.ముంబైలో 2008లో జరిగిన ఉగ్రదాడికి సంబంధించి కీలక నిందితుడిని భారతదేశానికి

2లో

# జనవరి 26న జెండా ఆవిష్కరణకు..

ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం

1947 ఆగస్టు 15న భారతదేశం స్వాతంత్ర్యం పొందిన రోజుగా ఈ రోజుని పురస్కరించుకుంటాం. ఈ రోజున న్యూఢిల్లీలోని ఎర్రకోట ప్రాంగణంలో ప్రధాన మంత్రి జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. త్రివర్ణ పతాకం ఎగరవేసే విధానానికి వస్తే.. జెండా స్తంభం దిగువ భాగంలో కడతారు. ఈ పతాకాన్ని పైకి లాగి ఆపై రెపరెపలాడించడం ద్వారా భారతదేశం స్వతంత్రమైందన్న గౌరవాన్ని తెలియజేస్తారు. ఇది బ్రిటిష్ పాలన నుంచి స్వతంత్ర దేశంగా అవతరించిందని గుర్తు చేసే ప్రత్యేక పద్ధతి.

జనవరి 26న గణతంత్ర దినోత్సవం

1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి రావడంతో ఈ రోజున గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటాం. జెండా ఆవిష్కరణ విధానానికి వస్తే.. జెండాను స్తంభం పైభాగంలో ముందుగానే కడతారు. ఆపై ఆవిష్కరించబడుతుంది. ఇది దేశం ఇప్పటికే స్వతంత్ర దేశమని తెలియజేసే పద్ధతి.

తేడాలు ఏమిటి..?

ఎగరవేసే వ్యక్తి స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధాన మంత్రి జెండాను ఎగురవేస్తారు. గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్రపతి జెండాను ఆవిష్కరిస్తారు. కార్యక్రమ స్థలం ఆగస్టు 15న ఎర్రకోట ప్రాంగణంలో వేడుకలు జరుగుతాయి. జనవరి 26న రాజ్‌పథ్ వద్ద జెండా ఆవిష్కరణ జరుగుతుంది.

జెండా ఎగరవేయుట, ఆవిష్కరణ ఆగస్టు 15న జెండాను స్తంభం దిగువన కట్టి, పైకి లాగి ఎగురవేస్తారు. జనవరి 26న జెండాను ముందుగానే స్తంభం పైభాగంలో కట్టి ఉంచి, ఆపై ఆవిష్కరించబడుతుంది.

ఈ తేడాల వెనుక అంతర్భావం

1947లో స్వాతంత్రం వచ్చినప్పటికి భారత రాజ్యాంగం అమలులోకి రాలేదు. ఆ కాలంలో రాజ్యాంగాధికారి అయిన రాష్ట్రపతి పదవి లేకపోవడంతో ఆగస్టు 15 నాడు ప్రధాని జెండా ఎగురవేశారు. కానీ 1950 జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి రావడంతో, గణతంత్ర దినోత్సవానికి రాష్ట్రపతి జెండాను ఆవిష్కరించడం ఆనవాయితీగా మారింది.

జెండా పండుగపై అవగాహన

త్రివర్ణ పతాకం మన సార్వభౌమత్వానికి, ఐక్యతకు ప్రతీక. పతాకానికి సంబంధించిన ఈ తేడాలు ప్రతి భారతీయ పౌరుడికి తెలియడం ఎంతో ముఖ్యం. ముఖ్యంగా విద్యార్థులకు జాతీయ పండుగల స్ఫూర్తి తెలియజేయాల్సి ఉంటుంది. జెండా రెపరెపలాడుతున్న ప్రతి సారి, దేశభక్తి గర్వాన్ని మన గుండెల్లో నిలుపుకుందాం. జై హింద్..!

## ముంబై దాడుల ప్రధాన సూత్రధారిని భారత్‌కు అప్పగించేందుకు అమెరికా గ్రీన్ సిగ్నల్

అప్పగించేందుకు అమెరికా సుప్రీంకోర్టు ఆమోదం తెలిపింది. తనను భారత్ కు అప్పగించకుండా అడ్డుకోవాలంటూ నిందితుడు తహవుర్ రాణా దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ కేసులో రాణా దోషిగా తేలిన నేపథ్యంలో నేరస్థుల అప్పగింత నుంచి మినహాయింపు పొందలేదని స్పష్టం చేసింది. తహవుర్ రాణాను అప్పగించాలంటూ భారత ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి అమెరికా గతంలోనే సానుకూలంగా స్పందించింది. అయితే, రాణా కోర్టును ఆశ్రయించడంతో అప్పగింత వ్యవహారం వాయిదా పడుతూ వస్తోంది. ఇప్పటికే పలు కోర్టుల్లో వేసిన పిటిషన్లు కొట్టివేయడంతో చివరి ప్రయత్నంగా రాణా అమెరికా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. తాజాగా సుప్రీంకోర్టు కూడా తిరస్కరించడంతో రాణాను భారత్‌కు అప్పగించడం ఖాయమని అమెరికా న్యాయ నిపుణులు చెబుతున్నారు. 26/11 ముంబై దాడితో సంబంధమున్న తహవుర్ రానాను త్వరలో భారత్‌కు తీసుకురావచ్చని తెలుస్తోంది. భారత్ %-% అమెరికా అప్పగింత ఒప్పందం ప్రకారం, అతనిని భారతదేశానికి పంపడానికి 2024 ఆగస్టులో అనుమతి లభించింది. తనను భారత్‌కు అప్పగించవద్దంటూ పలుమార్లు రానా అమెరికా కోర్టులను ఆశ్రయించాడు. చివరికి జనవరి 1న భారత్‌కు అప్పగిస్తూ అమెరికా సుప్రీంకోర్టు గట్టిగా ఆమోదించింది. ప్రస్తుతం లాస్ ఏంజెల్స్ జైలులో ఉన్నాడు.

## గ్రామసభల్లో గొడవలన్నీ ప్రతిపక్ష బిఆర్ఎస్ నాయకులు చేయించినవే

## నియోజకవర్గ అభివృద్ధికి అడ్డుపడుతున్న బీఆర్ఎస్ బిజెపి పార్టీలు

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీను



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జనవరి 25:**
లబ్దిదారుల ఎంపిక కోసం జరుగుతున్న గ్రామ సభలలో గొడవలు చేయిస్తున్నది ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నాయకులేనని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీను ఆగ్రహించారు. శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ...పదేళ్ల తర్వాత గ్రామ సభలు జరుగుతుండటంతో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటుచేసిన గ్రామసభలో నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ పై కావాలని కొంతమంది ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ దుష్ప్రచారం చేస్తూ అలజడి సృష్టించడం తగ్గదని హితవు పలికారు.అది కూడా బీఆర్ఎస్ వాళ్ళు ఉద్దేశపూర్వకంగా చేశారని ఆరోపించారు. మందుల సామెల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి వందల కోట్ల రూపాయలతో నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేశారని, అది చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని అన్నారు. 10 సంవత్సరాలు పరిపాలించిన బీఆర్ఎస్ పాలనలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు చెప్పిన వాళ్ళకే పథకాలు వచ్చేవని, ఫామ్ హౌస్ లో, ఎమ్మెల్యేలు ఇండ్లలో కూర్చొని లబ్ధిదారులను ఎంపిక చేసేవారిని విమర్శించారు.కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో గ్రామ సభల్లోనే ప్రజల సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా లబ్ధిదారులను గుర్తిస్తుంటే కావాలని బీఆర్ఎస్ రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో ఓట్లప్పుడే పథకాలు అరకొరగా ఇచ్చేవారన్నారు. కానీ ప్రజా అవసరాలు, ఆర్థిక వనరులను బట్టి పథకాలను అమలు చేస్తున్నారని వెల్లడించారు. పదేళ్లుగా రేషన్ కార్డులు ఇవ్వలేదని.. అందుకే ఉద్దేశపూర్వకంగా బీఆర్ఎస్ గొడవలు చేస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకుల మాయ మాటలు నమ్మి కొందరు ఆర్థిక, సామాజిక, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి సర్వేలో పాల్గొనలేదని.. ఇప్పుడు వాళ్ళకి పథకాలు రావనే ఆందోళన ఉందన్నారు. ఏ ఒక్క అర్హుడు నష్టపోకుండా ప్రజాపాలన దరఖాస్తులు తీసుకుంటున్నారని స్పష్టం చేశారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్యే పై, కాంగ్రెస్ పార్టీ పై అసత్య ఆరోపణలు మానుకోకుంటే ప్రజా క్షేత్రంలో తగిన గుణపాఠం చెప్తాం అని అన్నారు.

## కాంగ్రెస్ సంక్షేమ పథకాలు అర్హులకు అందడం లేదు: బిజెపి




**ఘట్కేసర్ జనవరి 25 (నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్ కేసర్ ప్రెస్ క్లబ్ లో ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షుడు కొమ్మిడి మైపాల్ రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు బసవరాజు గౌడ్, బిజెపి నాయకులు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలకు అర్హులైన పేదలకు కాకుండా కాంగ్రెస్ అనుభూతిపరులకు ఎంపిక చేస్తూ, ఇందిరమ్మ కమిటీల పేరుతో ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన వార్డు, గ్రామ సభలు అన్ని కాంగ్రెస్ సమావేశాలను తలపించాయని విమర్శించారు. ఇందిరమ్మ కమిటీల ప్రమేయం లేకుండా అధికారులు విచారణ జరిపి పథకాలను అర్హులైన నిరుపేదలకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న రేవంత్ రెడ్డి సర్కార్ కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు శ్రీధర్, నరేందర్ రెడ్డి, నరేష్, హర్షవర్ధన్, శంకర్, మమత శర్మ, రమేశ్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## ఫార్ములా ఈ రేస్ కేసులో కీలక పరిణామం.. మరొకరికి ఏసీబీ నోటీస్ జారీ!

ప్రస్తావించారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఎఫ్‌ఈవోకు ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేయడం సంచలనంగా మారింది. అయితే ఎఫ్‌ఈవో ను నిందితుల జాబితాలో చేరుస్తారా లేదా సాక్షిగా పరిగణిస్తారా అనే విషయం ఆసక్తిగా మారింది. నిబంధనల ప్రకారం రేస్ నిర్వహించేందుకు చెల్లించాల్సిన డబ్బులను అగ్రిమెంట్‌కు విరుద్ధంగా హెచ్ఎండీఏ చెల్లించిన విషయం తెలిసిందే. అయితే అగ్రిమెంట్ లేకపోయినా చెల్లింపులు ఎవరు చేసిన నిధులు చేరింది మాత్రం ఎఫ్‌ఈవో సంస్థకే. దీంతో ఈ సంస్థను సాక్షిగా పరిగణిస్తారా లేదా నిందితుల జాబితాలో చేరుస్తారా అన్నదీ ఆసక్తికరంగా మారింది. మరోవైపు ఈ కేసులో మరికొంతమంది సాక్షులను ఏసీబీ విచారిస్తోంది. హెచ్ఎండీఏ లోని పలువురు అధికారుల నుండి ఏసీబీ స్టేట్‌మెంట్ రికార్డ్ చేసింది. వీరితో పాటు గతంలో ఫార్ములా ఈ-రేస్ నిర్వహణ కోసం అప్పటి ప్రభుత్వం రెండు కమిటీలను సైతం నియమించింది. ఎగ్జిక్యూటివ్ కమిటీతో పాటు మేనేజింగ్ కమిటీని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నియమిస్తూ జీవోను సైతం జారీ చేసింది. ఆ కమిటీలో ఉన్న సభ్యుల స్టేట్‌మెంట్లను ఇప్పటికే ఏసీబీ రికార్డు చేసింది. వారు ఇచ్చిన సమాచారం ఆధారంగా త్వరలోనే కేటీఆర్ తోపాటు అరవింద్ కుమార్ కు మరో దఫా నోటీసు ఇచ్చేందుకు ఏసీబీ సిద్ధమైంది. ఇక తాజాగా ఎఫ్‌ఈవో సంస్థకు ఏసీబీ నోటీసులు జారీ చేసింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత సీజన్ 10 నిర్వహణ కోసం సీఎం రేవంత్ రెడ్డిని 2023 డిసెంబర్ లోనే ఎఫ్‌ఈవో సంస్థ సీఈవో ఆల్బర్టో కలిశారు. జనవరి 16న ఆయనకు ఏసీబీ నోటీసులు జారీ చేసింది. అయితే ఏసీబీ ఇచ్చిన నోటీస్‌కు జనవరి 25న ఆయన రిప్లై ఇచ్చారు. ఏసీబీ ఎదుట విచారణకు హాజరయ్యేందుకు తమకు నాలుగు వారాల సమయం కావాలని కోరారు. దీనిపై ఇంకా ఏసీబీ అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

## హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ విస్తరణ.. 1800 ఉద్యోగాలు

బాబుతో జరిగిన సమావేశంలో గ్రూప్ రియల్ ఎస్టేట్ అండ్ సప్లై చైన్, యూబీఎస్ ఇండియా చైర్మన్ హెరాల్డ్ ఎగ్గర్ కాన్ఫెడరేషన్ సూయిస్, కాన్ఫెడరేషన్ నిర్వహించిన %ఙఙూా% ఇన్వెస్ట్‌మెంట్ ఈవెంట్‌లో ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ విస్తరణ ప్రధానంగా హైదరాబాద్‌లో %ఖదీూ% ఫైనాన్స్, కార్యకలాపాలను బలోపేతం చేస్తుంది. మంత్రి శ్రీధర్ బాబు భారతదేశంలోనే అగ్రగామి జిసిసి హబ్‌గా హైదరాబాద్ ఎదుగుతున్నందుకు గర్వపడుతున్నామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. తెలంగాణ ఐటి ఎగుమతులు 30 బిలియన్ డాలర్లను అధిగమించాయని, నగరంలో జిసిసిల వృద్ధి కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించడం, డిజిటల్ ఆర్థిక వ్యవస్థను నడిపించడం కొనసాగిస్తున్నదని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ (జిసిసి) కోసం హైదరాబాద్‌ను దేశంలోనే అగ్రగామి కేంద్రంగా ఎదుగుతున్నందున, పెట్టుబడి-స్నేహపూర్వక, సాంకేతికతతో నడిచే, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న రాష్ట్రంగా భావిస్తున్నమని అన్నారు. తెలంగాణ ఐటి ఎగుమతులు %వి%30 బిలియన్లను అధిగమించాయని, హైదరాబాద్‌లో జిసిసిల వృద్ధిని చూస్తూనే ఉన్నామన్నారు. ఉపాధికి కొత్త మార్గాలను సృష్టించడం, మా డిజిటల్ ఆర్థిక వ్యవస్థను నడిపించడం లక్ష్యమన్నారు. అయితే యూబీఎస్ కార్యకలాపాల విస్తరణ మా మౌలిక సదుపాయాలు, ప్రతిభపై ప్రపంచ వ్యాపారాలు ఉంచుతున్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. స్విట్జర్లాండ్, ఇతర %ఙఖీూ% దేశాల నుండి పెట్టుబడులను ఆకర్షించడానికి ఇన్వెస్ట్ తెలంగాణ సెల్‌తో ప్రత్యేక %ఙఙూా% డెస్క్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

ఈ సందర్భంగా హెరాల్డ్ ఎగ్గర్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో దాని ఉనికిని రెట్టింపు చేయాలనే %ఖదీూ% నిర్ణయమని, ప్రాంతంలో అసాధారణమైన ప్రతిభ, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కలిగి ఉందన్నారు. తెలంగాణలో మా ఉనికిని మరింతగా పెంచుకోవడానికి మంచి అవకాశమని, అందుకు సంతోషిస్తున్నామని అన్నారు. ఇక్కడి ప్రాంతం వృద్ధికి ఈ బలాలను ఉపయోగించుకుని ముందుకు సాగుతామన్నారు.

## ఉత్తమ బి ఎల్ ఓ అవార్డు అందుకున్న చింతకుంట్ల రజిత

### అభినందించిన సహచర అంగన్వాడి టీచర్లు

**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జనవరి 25:**
గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామానికి చెందిన అంగన్వాడి టీచర్ చింతకుంట్ల రజిత చంద్రకళ నిబద్ధతతో విధులు నిర్వహించినందుకు గాను శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ చేతులమీదుగా ఉత్తమ బి ఎల్ ఓ అవార్డు ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ... నా సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసిన అధికారులకు, అందుకు సహకరించిన సిడిపిఓ కు,ప్రజలకు నా సహచర అంగన్వాడి టీచర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# అక్షిత రిపోర్టర్ ను పరామర్శించిన డిసిసిబి డైరెక్టర్ గుడిపాటీ సైదులు

**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జనవరి 25**
తుంగతుర్తి మండల అక్షిత రిపోర్టర్ పోలేపాక రామచంద్రు తండ్రి బిక్షం గురువారం సాయంత్రం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి, డిసిఎంఎస్ డైరెక్టర్ సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు శనివారం అయిన నివాసానికి వెల్లి బిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సైదులు వెంట 6 టీవీ రిపోర్టర్ ఆకారపు ఎల్లయ్య, ప్రజా జ్యోతి రిపోర్టర్ కొండగడుపుల ఎల్లయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు నరాల వీరయ్య ఉన్నారు.



# పోచారం మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సర్వ సభ్య సమావేశం

## ముఖ్య అతిధిగా మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డి

**పోచారం జనవరి 25 (నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది, దాదాపు 2కోట్ల 20లక్షల 87వేల రూపాయల అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో మరమత్తులకు , పోచారం పురపాలక సంఘంలో సీసీ కెమెరాలు విలీన గ్రామాల స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ , పారిశుద్ధ్య విభాగం ప్రజా పాలన నిర్వహణ కోసం, స్టేషనరీ కొనుగోలు , టౌన్ ప్లానింగ్ సీసీ రోడ్లు, భూగర్బ డ్రైనేజీ పనులు మొదలగు అంశాలపై చర్చించారు. అనంతరం పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ముఖ్య అతిథిగా మేడ్చల్ జిల్లా మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి విచ్చేశారు, ప్రతి ఒక్క కౌన్సిలర్ కి, కో ఆప్షన్ మెంబర్లకు శాలువా కప్పి జ్ఞాపక అందజేశారు. కొండల్ రెడ్డి మాట్లాడుతూ అయిదేళ్ళ లో దాదాపు 60 కోట్ల తో భావనలు సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, భూగర్బ డ్రైనేజీ లు, జంక్షన్ ల అభివృద్ధి శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించమని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడుస్తుందని, పోచారం కమిషనర్ ఈ అభివృద్ధిని ఇలాగే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్, కమీషనర్ వీరా రెడ్డి, కౌన్సిలర్స్ గోంగాళ్ళ మహేష్, నార్రి ధన లక్ష్మి కషయ్య, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, అకిటి శైలజ బల్ రెడ్డి ,మెట్టు బల్





రెడ్డి, బాలగొని వెంకటేష్ గౌడ్, నల్ల వెల్లి లక్ష్మి శేఖర్ ముదిరాజ్, బెజ్జంకీ హారిప్రసాద్ రావు, సామల శ్రీలత బుచ్చిరెడ్డి, సూర్వి రవీందర్ గౌడ్, అబ్బవతి నీ సరిత స్వామి, సూర్వి సుధ లక్ష్మీ శ్రీనివాస్ బద్దం మమతా జగన్ మోహన్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, దాసరి శంకర్ వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్ సిబ్బంది, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పైన ప్రతి పక్షాలు చేస్తున్న చిల్లర రాజకీయ లు మానుకోవాలి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కడారి సోమయ్య



**నాగారం, నమస్తే హైదరాబాద్ :(జనవరి 25)**
తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పై ప్రతిపక్షాలు చేస్తున్న చిల్లర రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కడారి సోమయ్య అన్నారు. శనివారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజాసేవ నే లక్ష్యం గా నిరంతరం తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి కొరకు నిర్విరామం గా కృషి చేస్తు కేవలం ఎమ్మెల్యే గా బాధ్యతలు చెప్పట్టిన సంవత్సరం కాలం లోనే నియోజకవర్గం అభివృద్ధి కోసం 1203 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం నుండి తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే మందుల సామేలుది అని, అటువంటి గొప్ప నాయకుడి పైన ప్రతి పక్ష పార్టీలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలను తప్పుడు ప్రచారాలకు గురి చేసి సమస్యలు సృష్టించాలను కుంటే తీవ్ర పరిణామాలు ఎదురుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమం లో నాగారం మండల నాయకులు ఆనంతుల వెంకటయ్య, చిప్పలపల్లి మల్సూర్, చిప్పలపల్లి ఉపేందర్, దున్నపోతుల చంద్రశేఖర్, చిప్పలపల్లి యాదగిరి, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మందుల సామేల్ పై చిల్లర రాజకీయాలు చేయడం హాస్యాస్పదం

## దళితుడైన ఎమ్మెల్యే మందుల సామేలుపై ప్రతిపక్షాలు కక్షగట్టాయి

## చింతకుంట్ల వెంకన్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్


## దొంగరి గోవర్ధన్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జనవరి 25:**
తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ప్రజాసేవే పరమావధిగా పనిచేస్తున్న తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ , కాంగ్రెస్ పార్టీపై చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ అన్నారు.మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇరువురు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రతి ఒక్క హమిని సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని వారు అన్నారు. తుంగతుర్తి లో శుక్రవారం గ్రామ సభలో కొంతమంది ప్రతిపక్ష నాయకులు, ఎమ్మెల్యే మందుల సామేలు,కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గత పది సంవత్సరాలుగా తెలంగాణలోని ప్రజలను బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీల అమలను ప్రతి ఒక్కటి అమలు చేస్తున్నారని అన్నారు. గత పది సంవత్సరాలుగా బీ.ఆర్ ఎస్ ప్రభుత్వం, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ తుంగతుర్తి నియోజకవర్గం ప్రజలను మోసం చేశారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఎమ్మెల్యే మందుల సామేలు ఆధ్వర్యంలో తుంగతుర్తి అంచలంచలుగా ఎదుగుతుందని అన్నారు.ప్రజల్లో బలం లేనటువంటి పార్టీ బీ.ఆర్.ఎస్ పార్టీ అని తుంగతుర్తి నియోజకవర్గానికి బీ.ఆర్.ఎస్ పార్టీ చేసింది ఏమీ లేదని విమర్శించారు. తుంగతుర్తి నియోజకవర్గం లో స్థానిక సంస్థలలో పోటీ చేయడానికి బిఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు కూడా దొరకని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. రాజకీయాలతో సంబంధం లేకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క పేదవారికి సంక్షేమ పథకాలు అందేయడానికి ముందు ఉంటుందని వారు అన్నారు. గ్రామ సభల్లో పాల్గొన్న దళితుడైన ఎమ్మెల్యే మందుల సామేలపై కొందరు చేస్తున్న అనాలోచిత వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డారు. గత కాంగ్రెస్ పార్టీ హాయంలోనే రేషన్ కార్డులు మంజూరు చేసామని బీ.ఆర్.ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డులు అందజేసిన దాఖలాలు లేవని బీఆర్ఎస్ పార్టీ మునిగిపోయే పడవ అని, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో వడివడిగా ముందుకు దూసుకెళ్తుందని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మహిళా నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి,రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొండరాజు,తుంగతుర్తి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పెట్ల శంకర్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు మాచర్ల అనిల్ కాస్ట్రో, తుంగతుర్తి టౌన్ అధ్యక్షులు ఉప్పల రాంబాబు, అన్నారం గ్రామ శాఖ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, కేశవపురం గ్రామ శాఖ అధ్యక్షులు మిర్యాల నాగయ్య, కర్వీరాల గ్రామ శాఖ అధ్యక్షులు బిక్షం, మండల ఎస్సీ సెల్ నాయకులు కలకోట్ల మల్లేష్, మంగళపల్లి నాగరాజు, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బొంకూరి రంజిత్, మండల యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కొండగడుపుల నవీన్, తుంగతుర్తి టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొంకూరి రమేష్, నాయకులు బొంకూరి నాగయ్య, మల్లెపాక నాగరాజు, తూము లింగన్న, శ్రీశైలం, అక్కినపల్లి నరేష్ బాషబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బొందుగుల మల్లమ్మ కి నివాళు లర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**దేవర్పుల(నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బొందుగుల యాకయ్య తల్లి బొందుగుల మల్లమ్మ (80) శుక్రవారం రాత్రి మరణించగా శనివారం విషయం తెలుసుకున్న మాజీ మంత్రి దయాకర్ రావు వారి ఇంటికి వెళ్ళి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి వెంట బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్,మండల,గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులున్నారు.



# కొత్తపల్లి మాణిక్యేశ్వరి మాత ఆలయంలో మహా గాయత్రి యజ్ఞం ఫిబ్రవరి 4న

**నమస్తే హైదరాబాద్ :**
శంకర్‌పల్లి మండల కొత్తపల్లి గ్రామంలో వెలసిన మాణిక్యేశ్వరి మాత ఆలయంలో పాదుక ప్రతిష్ట 20 వ వార్షికోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 4న రథసప్తమిని పురస్కరించుకుని మహా గాయత్రి యజ్ఞం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం ఆలయ ఆవరణలో కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక పోస్టర్ రిలీజ్ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి డా. హరి శంకర్, లింగారెడ్డి, రామ్ రెడ్డి, ఆంజనేయులు, భారలింగం, విశ్వం చారి, మాణిక్యం చారి, లింగారెడ్డి, నర్సింలు, ఆనందం, హన్మంత్ రెడ్డి, పెంటయ్య, దారం ప్రభు, దారం వెంకటేష్, శైలజ ఆగి రెడ్డి, భూషణం, నర్సింలు గౌడ్, రామచంద్రయ్య, సంగమేశ్వర్ పాల్గొన్నారు



## ఓటు పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కు - తహసిల్దార్ బ్రహ్మయ్య





**నాగారం నమస్తే హైదరాబాద్ :(జనవరి 25)**
ఓటు పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని తహసిల్దారు బ్రహ్మయ్య అన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం నుండి నాగారం గ్రామం వరకు ర్యాలీ నిర్వహించారు. అలాగే ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం స్థాపనకు గుర్తుగా దేశ వ్యాప్తంగా 2011 వ సంవత్సరం నుంచి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని అన్నారు. ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం భారతదేశం ఒక ప్రజాస్వామ్య దేశం. ప్రతి పౌరుడికి ఓటు వేసే ప్రాథమిక హక్కు ఉంది. ప్రజాస్వామ్యంలో ఓటు విలువ గురించి అవగాహన పెంచడం, ఎన్నికల ప్రక్రియలో చురుకైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పనిచేస్తుంది. ప్రతి వ్యక్తి ఓటు భవిష్యత్తుపై ఎలా గణనీయమైన ప్రభావం చూపుతుందో చెబుతుంది. బాధ్యతగా నైతికంగా ఓటు వేయడం ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది అని తెలియచేశారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాల్లో బిఎల్ఓలు గ్రామ ప్రజల చేత ప్రతిజ్ఞలు చేయించడం జరిగింది. ర్యాలీ,ముగ్గుల పోటీలలో పాల్గొన్న వారికి రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ అప్రిసియేషన్ సర్టిఫికెట్ అందించడం జరిగింది. అదేవిధంగా ముగ్గుల పోటీలో పాల్గొన్న వారందరికీ నగదు బహుమతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిటి షహరీన్ బేగం, ఎంపిడిఓ కే మారయ్య,ఎంఈఓ వాసం ప్రభాకర్, ఎంపీఎస్ఓ, ఆర్ఐ, మహిళా సంఘం సభ్యులు,విద్యార్థులు, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల ప్రభుత్వాధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సంచలన వార్తలకు మారుపేరుగా నిలుస్తున్నా పత్రిక న్యూస్ తెలంగాణ

### నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్ న్యూస్ తెలంగాణ దినపత్రిక 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన నగర మేయర్,కమీషనర్, కార్పొరేటర్,నాయకులు




**మేడిపల్లి జనవరి 25( నమస్తే హైదరాబాద్):** సంచలన వార్తలకు మారుపేరుగా నిలుస్తూ తనకంటూ ఘనా పాటి చరిత్రను మూటగట్టుకున్న న్యూస్ తెలంగాణ దినపత్రికకు ప్రత్యేక స్థానం ఉందని బోడుప్పల్ నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. శనివారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో న్యూస్ తెలంగాణ దినపత్రిక క్యాలెండర్ ను నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్, కమీషనర్ రామలింగం, న్యూస్ తెలంగాణ దినపత్రిక ప్రతినిధి మరాటి మత్స్యగిరి లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య పత్రిక అనుసంధానకర్తగా వ్యవహరించాలని,దమ్మున్న వార్తలతో,నిజాలను నీకు తెలుస్తూ,సత్యశోధన చేస్తూ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న పత్రిక న్యూస్ తెలంగాణ అని కొనియాడారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న పత్రిక న్యూస్ తెలంగాణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,కార్పొరేటర్ బోమ్మక్ కళ్యాణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దానగళ్ళ యాదగిరి,సీనియర్ రిపోర్టర్లు మరాటి మల్లేష్,చింత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ సుభాష్ నాయక్ ఆధ్వర్యంలో కాలనీ కమాన్ల నిర్మాణం

### తన సొంత నిధులతో ఏర్పాటుచేసిన ముఖ ద్వారాలు ప్రారంభం

**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ కేతావత్ సుభాష్ నాయక్ తన సొంత నిధులు సుమారు 6.5 లక్షలతో పంచవటి కాలనీ రోడ్ నెంబర్ 01,సౌత్ పంచవటి కాలనీ, కాకతీయ నగర్ కాలనీలలో నిర్మించిన ముఖ ద్వారాలను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ , పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్ , డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ , కార్పొరేటర్లు యుగంధర్ రెడ్డి , అనంత రెడ్డి , మంజుల రవీందర్ ,పాశం శశిరేఖ బుచ్చి యాదవ్ పప్పుల రాజేశ్వరి అంజి రెడ్డి , యాచారం మహేశ్వరి మహేష్ , బచ్చా రాజు, కాంగ్రెస్ నాయకులు శ్రీలత ,మణిరాం నాయక్ ,పుట్టు మంచి సునీల్ , జయేందర్ , నరసింహారెడ్డి , కాటపాక కుమార్ తదితరులు పాల్గొని ముఖద్వారాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సుభాష్ నాయక్ మాట్లాడుతూ 2వ డివిజన్ ప్రజల ఆదరాభిమానాలతో కార్పొరేటర్ గా గెలిచి విజయవంతంగా వారికి 5 సంవత్సరాలు సేవ చేసే అవకాశం కల్పించారని,దానికి కృతజ్ఞతగా చిరస్థాయిగా గుర్తుండే విధంగా తన సొంత నిధులతో పంచవటి కాలనీ రోడ్ నెంబర్01, సౌత్ పంచవటి కాలనీ,కాకతీయ నగర్ కాలనీలా ముఖద్వారాలను నిర్మించడం చాలా సంతోషంగా ఉందని,ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా డివిజన్ ప్రజలకు అండదండగా ఉంటానని కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులకు వివిధ కాలనీలా అధ్యక్ష, కార్యదర్శులకు,కాంగ్రెస్ శ్రేణులకు డివిజన్ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ నగర్ కాలనీ అధ్యక్షులు భాగ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శి జాంగిర్,ఉపాధ్యక్షులు సురేందర్ రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల బాలరాజు, సీనియర్ నాయకులు





శంకరాచారి, సౌత్ పంచవటి కాలనీ అధ్యక్షులు నరసింహారావు,కార్యదర్శి సుబ్బారావు ,బండారి మల్లేష్,ప్రధాన కార్యదర్శి నటరాజ్,అధ్యక్షులు వంగ శ్రీనివాస్ రెడ్డి,శ్రీ పంచవటి విగ్నేశ్వర ఆలయ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, వెలుగు శ్రీనివాస్ , సీనియర్ సిటిజన్ ఉమామహేశ్వరరావు, రమణ మూర్తి ఆంజనేయులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ముసుగులో వసూళ్లకు పాల్పడితే చర్యలు తీసుకోవాలి

### ఏసీపీ ని కోరిన కూకట్ పల్లి ప్రెస్ క్లబ్

### బోర్ల వద్దకు, సామాన్యులను ఇబ్బందులకు గురిచేయొద్దు

### డబ్బులు డిమాండ్ చేస్తే ఫిర్యాదులు చేయండి

**నమస్తే హైదరాబాద్ :**
గౌరవప్రదమైన జర్నలిజం వృత్తిని అప్రతిష్టపాలు చేస్తున్నటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కూకట్పల్లి ప్రెస్ క్లబ్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు కూకట్పల్లి ఏసిపి శ్రీనివాసరావును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టులకు ప్రత్యేక గుర్తింపు ఉందని, జర్నలిస్టులది అతి కీలకమైన పాత్ర అని చెప్పారు. కానీ ఈ మధ్యకాలంలో కొత్త దోరణిలతో జర్నలిస్టుల విలువలు మస్కబారే విధంగా కొందరు ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్యులకు అండగా నిలవాల్సిన జర్నలిస్టులే వారిని ఇబ్బందులకు గురిచేస్తున్న సంఘటనలు వెలుగు చూస్తుండడం విచారకరమన్నారు. సమాజంలో ఈ పోకడలతో జర్నలిస్టులు అంటే సామాన్యులకు చులకన భావం ఏర్పడుతుందని ఆవేదన చెందారు. జర్నలిస్టుల విలువలను కాపాడాల్సిన అవసరం ఉందని ఏసిపిని కోరారు. జర్నలిజం ముసుగులో అక్రమ మార్గంలో వసూళ్లకు పాల్పడుతున్న వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. బోర్ల దగ్గరికి, సామాన్యులు ఇల్లు కట్టుకుంటే వారి దగ్గరికి వెళ్లి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా ఇలాంటి అక్రమాలకు పాల్పడితే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. జర్నలిస్టుల పేరుతో సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏసీపికి జర్నలిస్టులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో ఉన్న జర్నలిస్టులకు ప్రస్తుతం ఉన్నటువంటి వారికి చాలా వ్యత్యాసం కనిపిస్తుందన్నారు. జర్నలిస్టుల పట్ల సామాన్యులకు చులకన భావం ఏర్పడిందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. బాధితుల వద్ద నుంచి ఫిర్యాదులు అందితే కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జర్నలిస్టు సంఘాల నాయకులు గడ్డమీది బాలరాజు, ఆర్కే దయాసాగర్, నిమ్మల శ్రీనివాస్, ఎం ఏ కరీం,నవీన్ రెడ్డి, ఏబీఎన్ వేణు, నాగరాజు, క్రాంతి, గంగరాజు, సదా మహేష్, మాణిక్య రెడ్డి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి గారికి పాలాభిషేకం.....

భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ గారి ఆధ్వర్యంలో 9%ష్ట్ర% వార్డు సింగన్నగూడెం చౌరస్తా వద్ద బైపాస్ రోడ్డుకు అండర్ పాస్ మంజూరు చేసిన శ్రీ నరేంద్ర మోడీ గారికి రవాణా శాఖ మంత్రి కేంద్ర మంత్రి నితిన్ గట్కరి గారికి కేంద్ర మంత్రి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి గారికి పాలాభిషేకం క్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మునిసిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ గారు 9%ష్ట్ర% వార్డ్ కౌన్సిలర్ నల్లమాస సుమా వెంకటేశ్వర్లు గారు నేషనల్ హైవే 163 హైదరాబాద్ టు వరంగల్ జాతీయ రహదారిపై సింగన్నగూడెం చౌరస్తా వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్న సందర్భంగా ప్రమాదాల నివారణకు అండర్ పాస్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వాన్ని కోరగా వెంటనే స్పందించి మంజూరు చేసిన భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారికి రవాణా శాఖ కేంద్రమంత్రి నితిన్ గట్కరి గారికి కేంద్రమంత్రి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కిషన్ రెడ్డి గారికి వారి చిత్రపటాలకు సింగన్నగూడెం చౌరస్తా వద్ద 9%ష్ట్ర% వార్డు యువకులు ప్రజలు పాలతో అభిషేకం చేసి వారి అభిమానాన్ని చాటుకోవడం జరిగింది. ప్రజల అవసరాల దృశ్య రహదారులు ఎంతో ముఖ్యమని అటువంటి రహదారులను ప్రపంచ ప్రామాణికాలతో ఇక్కడ రాజీ పడకుండా నిర్మిస్తుండడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారు కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా,పాదరాజు ఉమా శంకర్ రావు, కౌన్సిలర్లు బొర్ర రాకేష్ , జనగాం కవిత నరసింహచారి,ఉదరి లక్ష్మీ సతీష్, జిల్లా కో ఆప్షన్ మేంబర్ కోళ్ల బిక్

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 26-01-25 (4).pmd 4 1/26/2025, 4:38 AM